
# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దాయం విక్రమ్ రెడ్డి

❖ *సిద్ధాంతాల కోసం జీవించిన నాయకుడికి ఘన నివాళి*

**దశ,తుంగతుర్తి :** నమ్మిన సిద్ధాంతానికి నైతిక విలువలకు ఆదర్శాలకు మార్గదర్శకంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి అని ఎమ్మెల్యే మందుల సామెల్,ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామ్రేడ్ దాయం విక్రం రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు,అభిమానులు, పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ...



కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి రాజకీయ జీవితంలో దాదాపు 30 ఏళ్ల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కీలక పాత్ర పోషించారన్నారు. నిస్వార్థ సేవాభావంతో ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.1970 వ దశకం లో ఉవ్వెత్తున నడుస్తున్న విప్లవోద్యమంలో పాలు పంచుకుని పి డి ఎస్ యు లో చేరి గ్రామ యువత సహకారంతో రైతు కూలి సంఘాలు ఏర్పాటు చేసి పోరాడిన వ్యక్తి అన్నారు. తన తండ్రి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దాయం రాజిరెడ్డి ఆలోచనల మేరకు సిపిఐ పార్టీలో చేరి 1981 లో మొదటిసారి వెంపటి గ్రామ సర్పంచ్ గా గెలుపొందడమే కాకుండా తదనంతరం 1988లో ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నికయ్యారని తెలిపారు. గ్రామంలో ఐక్యత ప్రశాంతత అభివృద్ధి ప్రధాన అంశాలుగా తీసుకొని తన పాలనను కొనసాగించినట్లు తెలిపారు.1982 లో నవీన యువజన మండల ని స్థాపించి యువతకు క్రీడల పట్ల ఆసక్తిని,సమాజం పట్ల బాధ్యతను పెంపొందించారని అన్నారు.18 ఏళ్లపాటు అప్రహితంగా క్రీడా పోటీలు నిర్వహించి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి ఎంతో మంది క్రీడా నేపథ్యంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రావడానికి దోహదపడ్డారన్నారు.

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, నైతిక విలువలు, ఆదర్శాలు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఆయన జీవితం యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రజానాయకుడిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బండ ప్రకాశ్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మల్లు కపోతం రెడ్డి,పలు గ్రామాల సర్పంచులు,వివిధ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# యుద్ధం ఆపాలి, శాంతిని నెలకొల్పాలి

❖ *సూర్యాపేట జిల్లా కేంద్రంలో యుద్ధ వ్యతిరేక ర్యాలీ*

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న కూరమైన దాడులు, యుద్ధాన్ని ఆపివేయాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు సూర్యాపేట జిల్లా యుద్ధ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో యుద్ధం వద్దు ప్రపంచ శాంతి కావాలి. డౌన్ డౌన్ ట్రంప్, మోడీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ అమెరికా ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తూ వివిధ దేశాలపై పెత్తనం కోసం యుద్ధం చేస్తుందన్నారు. ప్రపంచ దేశాలలో ఉన్న ఆయిల్ పై పట్టు సాధించేందుకు యుద్ధం చేస్తున్నారని అన్నారు. ఇజ్రాయిల్, అమెరికా వెంటనే ఇరాన్ పై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రభావం ప్రపంచ దేశాలతో పాటు భారతదేశ పై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.

యుద్ధం మూలంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల పాటు యుద్ధం జరగడం మూలంగా అనేకమంది చిన్నపిల్లలు, వృద్ధులు ఆయా దేశాల పౌరులు చనిపోయారని అన్నారు. అంతర్జాతీయ యుద్ధ సూత్రాలను తుంగలో తొక్కిన ఇజ్రాయిల్, అమెరికా దాడులను ఐక్యరాజ్యసమితి, భద్రత మండలి జోక్యం యుద్ధాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఇరాన్ కు మద్దతు తెలుపవలసిన మోడీ అమెరికా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న దాడులను ఖండించకపోవడం దుర్మార్గమైన చర్యాని అన్నారు. తక్షణమే ఇరాన్ పై యుద్ధాన్ని ఆపి శాంతియుత వాతావరణంలో శాంతి చర్చలు చేపట్టి యుద్ధం మాదాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట లో రగ్బీ పోటీలు నిర్వహించడం హర్షణీయం

❖ *ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రగ్బీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలో రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు నిర్వహించడం హర్షనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. కుడకుడ క్రికెట్ మైదానంలో శనివారం, ఆదివారం జరుగనున్న రగ్బీ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రగ్బీ పోటీలు అమెరికా, యూరప్ దేశాల్లో ప్రత్యేకంగా ఆడే ఆటలని అటువంటి ఆటలను సూర్యాపేట లో నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. వేసవికాలం కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తాను విదేశాల్లో ఉద్యోగాలు చేసినప్పుడు క్రీడల్లో పాల్గొనేవాడినని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే సీఎం కప్ పోటీలను తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించారని, అటువంటి ముఖ్యమంత్రి లభించడం మన అదృష్టం అని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, గెలుపోటములను స్ఫూర్తితో తీసుకొని ఆడాలని ఆయన అన్నారు. ఈ పోటీల్లో 13 జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్, గుణగంటి హేమ సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి,, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అంజలి, నాయకులు అక్కినపల్లి జానయ్య, రాచకొండ శ్రీనివాస్, ఆలేటి మాణిక్యం, దివ్య, నిర్వాహకులు తరుణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఆదిత్య, జగన్, ఆంథోని, మహేందర్ పాల్గొన్నారు

# ఫిజిక్స్ వాలా విద్యాపీట్ మేనేజ్మెంట్ నాచారం లో విద్యార్థులకు తల్లిదండ్రులకు జేఈఈ, నీట్ పై అవగాహన

**దశ ఓయూ:** ప్రముఖ విద్యాసంస్థ ఫిజిక్స్ వాలా విద్యాపీట్ మేనేజ్మెంట్ నాచారం లో విద్యార్థులకు తల్లిదండ్రులకు జేఈఈ, నీట్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు 1500 మంది పైగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రాంతానికి సంబంధించి పిడబ్ల్యూ విద్యాసంస్థల చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ 20 రాష్ట్రాలలో 200 బ్రాంచ్ లతో దేశంలోనే అగ్రస్థానంలో విద్యావ్యవస్థలో కొనసాగుతూ హైదరాబాద్ లో 10 బ్రాంచ్ లను ఏర్పాటుచేసి విద్యా విధానంలో నూతన పద్ధతులతో అత్యుత్తమ విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ రీజియన్ సీఈవో డాక్టర్ ఇరుకుల్ల మునీందర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని ఈ దశలో రెండు సంవత్సరాలు తమ సమయాన్ని పర్ఫెక్ట్ గా సద్వినియోగం చేసుకుంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని చెప్పారు. 8, 9, 10 తరగతుల విద్యార్థుల కొరకు పర్ఫెక్ట్ ఫౌండేషన్ కోచింగ్ తోబాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండు సంవత్సరాల ఐఐటి




జేఈఈ కోచింగ్ తో పాటు వివిధ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి ఐఐటీ నీట్ లో సీట్ రాని విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ కూడా ఇస్తున్నాము అని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలో ఫిజిక్స్ వాలా ను ఏర్పాటు చేయటం తెలంగాణ ప్రాంత విద్యార్థులకు జాతీయస్థాయిలో చాలా అలవోకగా విజయం సాధించడానికి ఈ సంస్థ తోడ్పడుతుందని తెలిపారు.

# క్యాంప్ ఆఫీసులో ధ్వంసం చేసిన కాంగ్రెస్ గూండాలను శిక్షించాలి

❖ *తాటికొండ సీతయ్య మండల అధ్యక్షులు*

**దశ, తుంగతుర్తి:** గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అక్రమంగా చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం మని మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ... రాష్ట్రం లో ప్రభుత్వం పై పెరుగుతున్న వ్యతిరేకతనుంది ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ పెద్దల ఆలోచన ప్రకారమే ఇలాంటి అరాచకాలు చేస్తున్నారని. ప్రజలు గ్రహించారని తగిన విధంగా గుణ పాఠం చెప్పాలని సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జరిగినప్పుడు పోలీసులు చర్య తీసుకుని ఉంటే మళ్ళీ ఇక్కడ పునరావృతం కాకుండా ఉండేదని అన్నారు. ఒక చోట జరిగినప్పుడు పోలీసులు చర్య తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వల్లనే జడ్చర్ల లో జరిగిందని అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేక్యాంప్ ఆఫీసుపై దాడి అనేది తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ మనోభావాలనుదెబ్బతేయాలనే కుట్రలో భాగమేనని



అన్నారు. ఇలాంటి అరాచకాలు రాష్ట్రం లో మరెక్కడా జరగకుండా ఉండాలంటే పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఎన్ని అరాచకాలు సృష్టించినా కాంగ్రెస్ పార్టీ.. ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత పోగొట్టుకోలేరని. ఇంకెంత కాంగ్రెస్ పార్టీ కే నష్టమని అన్నారు. బీ ఆర్ ఎస్ కార్యకర్తలు ప్రజలు సంయమనం తో సమయం కోసం ఎదిరి చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశం లో బీ ఆర్ఎస్ జిల్లనాయకులు గుండగాని రాములు గౌడ్ పాల్గొన్నారు.

# అత్యాధునిక వసతులతో ఫంక్షన్ హాల్ ప్రారంభం

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** హైదరాబాద్ తరహాలో అత్యాధునిక వసతులతో, సకల సౌకర్యాలతో సూర్యాపేట లో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



సంకినేని వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఏఐసీసీ మాజీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 11వ వార్డు పిల్లలమర్రి స్టేజి సమీపంలో రుద్రంగి ఏసీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రం ఏర్పాటు తర్వాత సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నిర్వాహకులు రుద్రంగి సురేష్ మంజుల మాట్లాడుతూ పార్కింగ్, లైటింగ్, కాంపౌండ్ వాల్, అత్యాధునిక సౌకర్యాలతో అన్ని వసతులు కల్పించామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా స్వర్ణగిరి అర్చకులతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ను ఎంతో వైభవంగా నిర్వహించారు. భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణము తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ చల్లమల్ల నర్సింహ, రమేష్, నిమ్మల శ్రీను, ఉప్పల ఆనంద్, ఎల్గూరి రజితవీరయ్య గౌడ్, గునగంటి హేమసతీష్, అబీద్, కక్కిరేణి శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ దంపతులను సన్మానించిన ఆటో యూనియన్ సభ్యులు



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ గా ఎన్నికైన మొరిశెట్టి నివేదిత లక్షాధిని కొత్త బస్టాండ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మక్బుల్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు అండగా ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టేటి రాజు, వెంకట్ నాయుడు, బొమ్మగాని కృష్ణ, మాల్సూర్, యకూబ్ సత్తి, కేసరపు రాము, చిరంజీవి, సుమన్, రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధం

❖ *పరీక్షన్ రాజ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్*




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** తరతరాలుగా వివక్షకు గురై సామాజిక, రాజకీయం, ఆర్థికం, వ్యవసాయము, పరిశ్రమల పరంగా వెనకబడి ఉన్నటువంటి దళితులు ఆత్మగౌరవం కోసం భారతదేశంలో క్రైస్తవం మతంలో ఉంటే వారికి రావలసిన రాజ్యాంగపరమైన హక్కులు కాలరాస్తాం అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం తగదని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ పరీక్షణ్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత రాజ్యాంగం ఆర్టికల్ 25,26 కల్పించినటువంటి మత స్వేచ్ఛను అడ్డుకోవడమే అని తెలియజేశారు. దళితులు కాకుండా ఇతర కులాల వారు ఏ మతానికి వెళ్లిన వారికి హక్కులు ఉంటాయి కానీ ఒక దళితులకు మాత్రమే హక్కు లేదు అనడం ఇది పూర్తిగా దళితులపై జరుగుతున్న వివక్ష అని తెలిపారు 1950 ప్రెసిడెంటల్ ఆర్డర్ భారత రాజ్యాంగానికి విరుద్ధమైన ఆర్డర్ అని,వీటిని వెంటనే రాష్ట్రపతి రద్దు చేయాలని అన్నారు. దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని లేకుంటే రానున్న రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ దళిత క్రైస్తవుల పక్షాన పోరాడుతుందని ఆయన తెలియజేశారు.

## తుంగతుర్తి మండల ఫోరం అధ్యక్షులు బికోజ్, ఉపాధ్యక్షులు మల్లేష్ ను ఎమ్మెల్యే శాలువతో ఘన సన్మానం

**దశ,తుంగతుర్తి:** తుంగతుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత మందుల సామేలను తుంగతుర్తి మండల ఫోరం సర్పంచ్ల అధ్యక్షులు సభవత్ బికోజి, ఉపాధ్యక్షుడు కలకోట్ల మల్లేష్ ఎమ్మెల్యే వారిని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ల అధ్యక్షున్ని, ఉపాధ్యక్షున్ని శాలువతో సన్మానించి వారిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధగ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## కన్న తల్లి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం




**దశ, సూర్యాపేట ప్రతినిధి:** ప్రజాల సౌకర్యార్థం ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల తాసిల్దార్ అమిన్ సింగ్ అన్నారు. మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడి నరసమ్మ జ్ఞాపకార్థం ఆత్మకూరు(ఎస్) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దహార్తిని తీర్చేందుకు తన తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. చలివేంద్రాన్ని కార్యాలయానికి వచ్చే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడి ఫౌండేషన్ చైర్మన్ మేడి కృష్ణ, ఎంపీడీవో హసీం, ఎస్సై శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత భూపతి రాములు, ఏపీవో రాము జంగం జానయ్య, మేడి ముత్తయ్య, మేడి లింగయ్య, మేడి నాగయ్య, పద్మ, సునీత, అలివేల, ములకలపల్లి వెంకన్న, బచ్చలకూరి నవీన్, రమేష్, మొలకలపల్లి విష్ణు, చరణ్ తదితరులు ఉన్నారు.

## నైతిక విద్యయే భవితకు పునాది

❖ *ఘనంగా సరస్వతి విద్యానిలయం వార్షికోత్సవ వేడుకలు*




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని 55 సంవత్సరాల చరిత్ర గల శ్రీ సరస్వతీ విద్యా నిలయం ఆంగ్ల మాధ్యమం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యాజమాన్య చైర్మన్ డాక్టర్ ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి సభాధ్యక్షులుగా ప్రసంగిస్తూ విద్యార్థులకు బాల్య దశలోనే నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా భావితరానికి సమర్థవంతమైన పౌరులుగా ఎదుగుతారని ఉద్బోధించారు. ప్రధాన వక్త గా హాజరైన అర్థ ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ క్రమశిక్షణ, దేశభక్తి, సంస్కారంతో కూడిన విద్య అవసరమని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో యాజమాన్య ఉపాధ్యక్షులు గుండా రమేష్, సెక్రటరీ పర్వతం శ్రీధర్, ప్రధానోపాధ్యాయురాలు కర్పూరం కవిత, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగవల్లి ప్రభాకర్, గట్ల సోమయ్య, పీవీ లక్ష్మీనారాయణ, గజ్జల వెంకటరెడ్డి, నరేందర్ రావు, పాఠశాల తల్లిదండ్రులు, పుర ప్రముఖులు హాజరైనారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా అలరించాయి.